క్లుప్తంగా

పరీక్షలంటే భయం వీడాలి

భైంసాటౌన్: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని మానసిక వైద్య నిపుణులు అల్లాడి సురేశ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై మార్గదర్శనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాలను పలుమార్లు చదవడం ద్వారా సులభంగా గుర్తు ఉంచుకోవచ్చన్నారు. చదివే విధానం, జ్ఞాపకశక్తి పెంచుకునే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. హెచ్ఈవో కలీమొద్దీన్, నరేశ్, గంగన్న, కమలేశ్‌యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో మంగళవారం దివ్యాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. 22 మందికి దివ్యాంగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించినట్లు ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం విద్యావనరుల కేంద్రంలో నిర్వహించే వైద్య శిబిరానికి దివ్యాంగులు హాజరై పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఐఈఆర్టీ భూమన్న, రాము సిబ్బంది పాల్గొన్నారు.

కేటాయించిన స్థలంలో విక్రయించుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: చిరువ్యాపారులు రోడ్లపై కాకుండా తమకు కేటాయించిన స్థలంలోనే కూరగాయలను విక్రయించుకోవాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చైన్‌గేట్, ఇందిరానగర్ ప్రాంతంలో ఉన్న గాంధీ కూరగాయల మార్కెట్‌ను డీఈ జాదవ్ సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్‌తో కలిసి ఆయన సందర్శించారు. ప్రజలకు ఇబ్బంది కల్గించేలా రోడ్డుపైకి వచ్చి వ్యాపారాలు చేయవద్దని సూచించారు. ఇందులో సిబ్బంది ఉన్నారు.

తాత్కాలికంగా సీసీఐ కొనుగోళ్లు నిలిపివేత

భైంసాటౌన్: భైంసా వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని సీసీఐ కేంద్రాల్లో నాలుగు రోజులపాటు పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి అడెల్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి నిల్వలు పేరుకుపోవడంతో ఫిబ్రవరి 1 నుంచి 4వరకు కొనుగోళ్లు నిలిపివేస్తామని.. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

ఉపాధి గ్రామసభలు

ఖానాపూర్: మండలంలోని గోడలపంపు, బావాపూర్(కే), ఎక్బాల్‌పూర్, తర్లపాడ్, పాత ఎల్లాపూర్, బీర్నంది, కోలంగూడ, అడవిసారంగాపూర్, మేడంపల్లి గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించారు. 2022–23లో చేపట్టిన పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామసభల్లో వివరించారు. తిరుపతి, బీర్ల లక్ష్మి, పెద్ది గోదావరి, లక్ష్మణ్‌రావు, గంగాధర్, లింగు, రాజునాయక్, శంకర్, నర్సయ్య, మహేశ్, మహ్మద్ తదితరులు ఉన్నారు.

‘ఆదర్శ’లో బదిలీలు చేపట్టాలి

కుంటాల: జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దాసరి శంకర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సభ్యత్వ న మోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా ఉద్యోగుల జీ తాలు, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్ర ధాన కార్యదర్శి పెంట అశోక్, నాగయ్య, లక్ష్మణ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల రక్షణకే కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ముధోల్: శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు నిర్వహిస్తున్నట్లు ముధోల్ సీఐ మల్లేశ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయా కాలనీల గుండా కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికిరణ్, సిబ్బంది ఉన్నారు.

వరిపొలం పరిశీలన

ముధోల్: అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఏఈవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంటలో వరి పొలాలను పరిశీలించారు. వరి పంటను దెబ్బతీస్తున్న మొగి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల పొలంలో కార్టప్‌హైడ్రో క్లోరైడ్ గుళికలు ఎకరాకు 8కిలోలు వేసుకోవాలని సూచించారు. వారి వెంట రైతులు, శాస్త్రవేత్త కార్తీక్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధి ప్రదాతలు

- సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పిస్తున్న దాతలు
- విద్యార్థులకు దూరమవుతున్న ఇబ్బందులు

లక్ష్మణచాంద: సౌకర్యాలు కల్పిస్తూ సర్కారు బడుల బలోపేతానికి పలువురు మనసున్న మహారాజులు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులతోపాటు తమ వంతుగా సాయం అందిస్తూ పెద్ద మనసు చాటుకుంటున్నారు. అందరి మన్ననలు పొందుతూ పాఠశాలల అభివృద్ధి ప్రదాతలుగా నిలుస్తున్న వారిపై ప్రత్యేక కథనం..



లక్ష్మణచాంద ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటపరికరాలు



సోన్ మండలం న్యూవెల్మల్‌బొప్పారం ఉన్నత పాఠశాలలో దాతలు నిర్మించిన వేదిక



వద్యాల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ప్రతిభా పురస్కారాలు

- లక్ష్మణచాంద మండలంలోని వద్యాల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఏర్పాటుకు గ్రామానికే చెందిన దివంగత నల్ల భీమ్‌రెడ్డి అప్పట్లోనే సొంత స్థలం ఎకరాన్ని విరాళంగా అందించి పెద్ద మనసును చాటుకున్నాడు. వారిని స్ఫూర్తిగా తీసుకొని భీమ్‌రెడ్డి కుమారులు సైతం సేవ బాటలోనే పయనిస్తున్నారు. 2014–15 విద్యా సంవత్సరం నుంచి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 వేలను అందజేస్తున్నారు.
- వద్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన వర్దిని గోవర్ధన్‌రావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.40 వేలు వెచ్చించి సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేశారు. వీడీసీ ఆధ్వర్యంలో రూ.12వేలతో బ్యాండ్ కొని పాఠశాలకు అందజేశారు.
- మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.లక్షన్నరతో లక్ష్మణచాందకే చెందిన అట్ల పెద్దరాజారెడ్డి విద్యార్థులు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేశారు. లక్ష్మణచాంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003–04లో పదోతరగతి చదివిన విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో రూ.30 వేలు వెచ్చించి సరస్వతీదేవీ విగ్రహం ఏర్పాటు చేశారు.
- పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన వైద్యులు దామోదర్ రెడ్డి రూ.18 వేలతో ప్రింటర్‌ను విరాళంగా అందించారు. విద్యార్థుల యూనిఫాం కుట్టేందుకు సురేందర్ రెడ్డి అనే గ్రామస్తుడు రూ.8 వేలు అందజేశారు.
- పొట్టపెల్లి(కే) ప్రాథమిక పాఠశాలలో గ్రామానికే చెందిన పోతుగంటి రమేశ్‌కుమార్ రూ.25వేలతో విద్యార్థులకు ఆటపరికరాలు ఏర్పాటు చేశారు.
- చామన్‌పెల్లికి చెందిన ఏలేటి మహిపాల్‌రెడ్డి, నవీన్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూ.25 వేల విలువైన కమాన్‌లను ఏర్పాటు చేశారు.
- సోన్ మండలంలోని న్యూవెల్మల్–బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామం నుంచి విదేశాలకు వెళ్లిన ఎన్ఆర్ఐలు రూ.80 వేలతో వేదిక(స్టేజీ) నిర్మించి, షెడ్డును రూ.లక్షా ఇరవై వేలతో ఏర్పాటు చేశారు.
- సోన్ మండలం న్యూవెల్మల్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామానికే చెందిన లత–రవి దంపతులు రూ.30 వేలతో సరస్వతీదేవీ విగ్రహం ఏర్పాటు చేశారు.

విద్యార్థుల కోసమే..



పొట్టపెల్లి(కే) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు రూ.25వేలతో ఆట పరికరాలు ఏర్పాటు చేయించా. దీంతో చిన్నారులు చదువుతోపాటు ఆటలపై దృష్టి సారించి ఉల్లాసంగా గడుపుతారు. – రమేశ్‌కుమార్, పొట్టపెల్లి(కే)

ఉపయోగకరంగా ఉన్నాయి



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దాతలు సమకూర్చిన ఆట వస్తువులు మాకు ఎంతో ఉపయోగపడుతున్నా యి. ఖాళీ సమయంలో బయటకు వెళ్లకుండా క్రీడా పరికరాలతో ఆడుకుంటున్నాం.
– మల్లీశ్వరి, లక్ష్మణచాంద

దాతలకు కృతజ్ఞతలు



తమ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న వీడీసీ సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా ప్రతిభా పురస్కారాలతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. దీంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తున్నారు. – అశోక్‌వర్మ, ప్రధానోపాధ్యాయుడు,వద్యాల్

ఈరోజు

భైంసా ఆస్పత్రిలో ‘సదరం’

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం సదరం శిబిరం నిర్వహించనున్నారు. భైంసా పట్టణంతోపాటు భైంసా, ముధోల్, తానూర్, కుభీర్, కుంటాల, లోకేశ్వరం, నర్సాపూర్(జి) మండలాల పరిధిలోని దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకున్నవారు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని అధికారులు సూచించారు.

లక్ష్మణచాంద సర్వసభ్య సమావేశం

లక్ష్మణచాంద: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు లక్ష్మణచాంద మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అడ్వాల పద్మ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరవుతారని.. సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తమ నివేదికలతో రావాలని సూచించారు.

తానూరులో..

తానూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు తానూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

జాతిపితకు ఘన నివాళి

భైంసారూరల్: మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు మహాత్మగాంధీకి నివాళులర్పించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మౌనం పాటించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ విద్యార్థులకు వివరించారు. అనంతరం వైద్య సిబ్బంది కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. సర్పంచ్ శ్రీనివాస్, వైద్యసిబ్బంది సుమ, ఇందిర, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యం పోషకాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న వైద్యులు శ్రీమంత్

లక్ష్మణచాంద: నిత్యం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని వైద్యుడు శ్రీమంత్ పేర్కొన్నారు. ఎనీమియా సే నిర్మల్ ముక్త్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం మల్లాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేశారు. ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పాలు, కోడిగుడ్లు ఉండేలా చూసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, తహసీల్దార్ శ్రీలత, సూపర్‌వైజర్ భాగ్యవతి, సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించాలి



విద్యార్థిని చదివిస్తున్న అధికారి నర్సయ్య

లక్ష్మణచాంద: విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కనకాపూర్ ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన ఉపకరణాలను ఉపయోగిస్తూ.. ప్రగతి నివేదికలను పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, ఉపాధ్యాయులు, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

డ్రాపౌట్ విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు



విద్యార్థితో మాట్లాడుతున్న హెచ్ఎం విద్యాసాగర్

సోన్: విద్యార్థులు గైర్హాజరవకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని తీసుకోవాలని మండలంలోని న్యూవెల్మల్‌బొప్పారం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ఉదయం ఉపాధ్యాయులు ఐదు బృందాలుగా ఏర్పడి న్యూవెల్మల్, బొప్పారం, కూచన్‌పెల్లి, సంగంపేట, మూటాపూర్ అక్కపూర్ గ్రామాలకు వెళ్లి పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. విద్యార్థుల ప్రవర్తన, చదువు, సమయపాలన తదితర వివరాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేశ్, సాయారెడ్డి, లింగారెడ్డి, శ్రీ నివాస్‌రెడ్డి, పోతన్న, గంగాధర్, దత్తురాం, పీడీ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

దాతలు ముందుకురావాలి



రగ్గులు అందుకున్న పేదలతో ఆంజనేయులు

లోకేశ్వరం: దాతలు ముందుకొస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని మాఅమ్మ–నాన్న ఫౌండేషన్ చైర్మన్ మాదరి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో ఫౌండేషన్ 13వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 21 మందికి రాష్ట్రస్థాయి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వేదం విద్యార్థులు ప్రదర్శించిన నాటిక, సంతోష్ చేసిన మిమిక్రీ అలరించాయి. అనంతరం వంద మందికి రగ్గులు పంపిణీ చేశారు. బజారత్నూర్ ఎంపీడీవో రాధ, శ్రీసాయి అనాథాశ్రమం వ్యవస్థాపకులు దెబ్బడి అశోక్, లస్మన్న, అశోక్‌కుమార్, సుకుమార్, శ్రీరాములు, సుమీద్, అనిల్‌కుమార్, రమేశ్, శ్రీహరి, అన్నపూర్ణ, సురేశ్ ఉన్నారు.

ఘనంగా తెప్పోత్సవం

కుంటాల: మండలంలోని వెంకూర్ వాగు వద్ద మంగళవారం కుంటాలకు చెందిన బేడ బుడగ జంగం సభ్యుల ఆధ్వర్యంలో తెప్పోత్సవం నిర్వహించారు. తమను సుఖ సంతోషాలతో ఉంచాలని పూజలు చేశారు. కుటుంబసభ్యులు సహపంక్తి భోజనాలు చేశారు. సంఘ పెద్దలు అడెల్లు, సతీశ్ పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలపొద్దు

నిర్మల్‌టౌన్: ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై, దుకాణాల ఎదుట వాహనాలను నిలపొద్దని ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, సాయికృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దు కా ణాల ఎదుట నిలిపిన వాహనాలకు చలాన్లు వి ధించా రు. అనంతరం రోడ్లపై ఏర్పాటు చేసిన దుకాణాల ప్రకటనల బోర్డులను తొలగించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రకటన బోర్డులు, వాహనాలను రోడ్లపై ఉంచొద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో తగ్గుతున్న నేరాలు

ముధోల్: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని.. ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సాయికిరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్‌బిడ్‌లో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న 10 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని రైస్‌మిల్లుల్లో సీసీ కెమెరాలను పరిశీలించారు. వారి వెంట మిల్లు నిర్వాహకుడు నరేందర్‌రాథోడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ విద్యార్థినులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ఎస్‌వో సునీత తెలిపారు. ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన ఐకేఎఫ్ఐ నేషనల్ కరాటే చాంపియన్ షిప్–2024లో ఎనిమిదో తరగతి విద్యార్థినులు బి.అక్షయ, ఆర్.రక్షిత బంగారు, జి.దీక్షిత కాంస్యం, తొమ్మిదో తరగతి విద్యార్థిని కె.హరిణి కాంస్యం సాధించారు.ఉపాధ్యాయులు అభినందించారు.

యువకులకు సన్మానం

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌లో నర్సింగ్ ఆఫీసర్లుగా ఎంపికైన ఇద్దరు యువకులు రేని రమేశ్, మూగ సుశాంత్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవి, వీడీసీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్, వీడీసీ సభ్యులు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధాకర్

భైంసాటౌన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించేందుకు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని భైంసా జీఆర్‌పీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కళాశాలలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్)లో భాగంగా క్యాంపస్ టు కార్పొరేట్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రిసోర్స్ పర్సన్ ముఖీత్ మాట్లాడుతూ విద్యార్థులు ఏయే రంగంలో రాణించాలన్న ఆయా రంగాల్లో నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టాస్క్ కోఆర్డినేటర్ సుభాష్, మెంటార్ శ్రీనివాస్, అధ్యాపకులు గంగాధర్ తదితరులున్నారు.


‘భారత్‌బంద్ విజయవంతం చేయాలి’

పెంబి: వచ్చే నెల 16న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు డాకూరి తిరుపతి కోరారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం గ్రామీణ భారత్ బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయడంతోపాటు కనీస వేతనం నెలకు రూ.26వేలు, ఉపాధి కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలని కోరారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంభు, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు గంగామణి ఉన్నారు.

‘నర్సారెడ్డి మరణం తీరనిలోటు’

నిర్మల్‌ఖిల్లా: రాజకీయ కురువృద్ధుడు, విలువలు పాటించిన నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నిర్మల్ ప్రాంతానికి చెందిన దివంగతనేత పొద్దుటూరి నర్సారెడ్డి మరణం జిల్లా ప్రజలకు తీరని లోటని తెలంగాణ రచయితల వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు, ప్రముఖ కవి డాక్టర దామెర రాములు అన్నారు. నర్సారెడ్డి మృతికి ఒక ప్రకటనలో నివాళులర్పించారు. నిర్మల్ జిల్లా రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసి, ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు, సరస్వతి కాలువ నిర్మాణం, స్వర్ణప్రాజెక్టు తదితర నీటిపారుదల కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ఆయన హయాంలోనే నిర్మల్‌కు పీజీ కళాశాల, ఆర్టీసీ బస్టాండు, పలు ప్రభుత్వ కార్యాలయాలు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ శాఖలకు మంత్రిగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. కళలు, సాహిత్య రంగాలపై ప్రత్యేక అభిరుచి కలిగి ఉండేవారని గుర్తు చేసుకున్నారు.

నిర్మల్ ఆసుపత్రిలో సదరం శిబిరం




కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు సురేశ్

నిర్మల్‌చైన్‌గేట్:జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో మంగళవారం కంటికి సంబంధించి సదరం శిబిరం నిర్వహించారు. సీనియర్ కంటి వైద్యుడు బి.సురేశ్ ఆధ్వర్యంలో దరఖాస్తుదారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 60 మంది దరఖాస్తు చేసుకోగా కొత్తవారు 30 మంది, రెన్యూవల్ కోసం 27 మంది హాజరయ్యారు. డాక్టర్ సారా, పవన్, నిర్వాహకులు ప్రదీప్ పాల్గొన్నారు.


నూతన కార్యవర్గం

ఖానాపూర్: పట్టణంలోని తిమ్మాపూర్ పద్మశాలి సంఘం పరిధిలోని విద్యానగర్–2 నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు సభ్యులు తె లిపారు. గౌరవ అధ్యక్షుడిగా ఎనగందుల నారాయణ, అధ్యక్షుడిగా వడ్లకొండ రాజన్న, ప్రధాన కార్యదర్శిగా మామిడాల రమేశ్, కోశాధికారిగా వడ్లకొండ భూమన్న, ఉపాధ్యక్షులుగా నల్ల నాగరాజు, శి లారి రవి, సామల ప్రభాకర్, ఎనగందుల రవి, సంయుక్త కార్యదర్శిగా నాగుల రమేశ్, గాదాసు లక్ష్మణ్, సలహాదారులుగా నరేందర్, రాంచందర్, రాజేశ్వర్, రమణయ్య, కన్నయ్య, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా అంకం పోశెట్టి ఎన్నికయ్యారు.


నియామకం



కె.వెంకటేశ్



సాయినాథ్



మల్లారెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్:నెహ్రూ యువ కేంద్ర జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా కుమ్మరి వెంకటేశ్‌ను నియమిస్తూ మినిస్టరీ ఫర్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో నామినేట్ చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అనురాగ్ సింగ్ ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నాయకులు వెంకటేశ్‌ను ఘనంగా సన్మానించారు.
సాదు ప్రభాకర్, బీజేపీ సోషల్ మీడియా పార్లమెంటు కోకన్వీనర్ లక్కడి శ్రావణ్‌రెడ్డి ఉన్నారు.
కుంటాల: నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ నిర్మల్ జిల్లా అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామానికి చెందిన సూర్యవంశీ సాయినాథ్, లింబా(కె) గ్రామానికి చెందిన మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

భైంసాటౌన్: పట్టణంలోని గుజిరిగల్లి శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా పట్టణంలోని వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించారు. యువరైతు పురస్తు రాహుల్ సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ప్రధానాచార్యులు గంగాధర్, ఆచార్యులు ఉన్నారు.

జయంతి

భైంసాటౌన్: పట్టణంలోని పులేనగర్‌లో విపశ్యన గురువు సత్యనారాయణ గోయెంకా జయంతిని బీఐఎస్ భైంసా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విపశ్యన అసిస్టెంట్ టీచర్ ఆనంద్‌రావ్ షానే, సాధకులు ప్రసంజీత్ హేమ్లే, విఠల్ బిరదే, సాగర్‌బాయి షానే, గంగాధర్ దగ్డే, బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.